Registered No. HSE / 49 [ Price : Rs. 1-20 Piase]

# ఆంధ్రప్రదేశ్ రాజపత్రము

# THE ANDHRA PRADESH GAZETTE

## PART IV- A EXTRAORDINARY

## PUBLISHED BY AUTHORITY

NO. 6] HYDERABAD, FRIDAY, SEPTEMBER 5, 2014

## ANDHRA PRADESH BILLS
## ANDHRA PRADESH LEGISLATIVE ASSEMBLY

The following Bill was introduced in the Andhra Pradesh Legislative Assembly on 5th September, 2014.

## L.A. Bill No. 6 of 2014.

## A BILL FURTHER TO AMEND THE ANDHRA PRADESH CHARITABLE AND HINDU RELIGIOUS INSTITUTIONS AND ENDOWMENTS ACT, 1987

Be it enacted by the Legislature of the State of Andhra Pradesh in the Sixty – fifth Year of the Republic of India as follows:-

Short title and Commencement.

1. (1) This Act may be called the Andhra Pradesh Charitable and Hindu Religious Institutions and Endowments (Amendment) Act, 2014.

(2) (a) clause (i) of section 2 shall come into force on such date as the State Government may by notification appoint,

(b) The rest of the provisions of the Act, shall be deemed to have come into force with effect on and from the 9th August, 2014.

Amendment of section 15, Act 30 of 1987.

2. In the Andhra Pradesh Charitable and Hindu Religious Institutions and Endowments Act, 1987 (hereinafter referred to as the Principal Act), in section 15, -

(i) for sub-section(1), the following shall be substituted, namely,-

"(1) Any institution included in the list published under clause (a) of section 6,-

(i) where the income for the institution exceeds Rs.20.00 crores (Rupees Twenty Crores) per annum, the Government shall constitute a Board of Trustees consisting of fifteen (15) persons;

(ii) where the income for the institution is between Rs.5.00 crores (Rupees Five Crores) to Rs.20.00 crores (Rupees Twenty Crores) per annum, the Government shall constitute a Board of Trustees consisting of eleven (11) persons;

(iii) where the income for the institution is between Rs.1.00 crore (Rupees One Crore) to Rs.5.00 crores (Rupees Five Crores) per annum, the Government shall constitute a Board of Trustees consisting of nine (9) persons;

(iv) where the income for the institution is between Rs.25.00 lakhs (Rupees Twenty Five Lakhs) to Rs.1.00 crore (Rupees One Crore) per annum, the Andhra Pradesh Dharmika Parishad shall constitute a Board of Trustees consisting of nine (9) persons.".

(ii) in sub-section (2),-

(a) in the opening paragraph, for the words "five persons", the words "seven persons" and for the words "three persons" , the words "five persons" shall respectively be substituted;

(b) for the fifth proviso, the following shall be substituted, namely:-

"provided also that two members of the Board of Trustees shall be prominent persons with a long track record of philanthropy and support to Hindu Religious Institutions".

3. In section 96 of the principal Act, in sub-section (1),- Amendment of section 96.

(i) in the opening paragraph, for the words, "fifteen members", the words "nineteen members" shall be substituted;

(ii) after item (v), before the proviso, the following shall be added, namely:-

"(vi) one shall be prominent person with a long track record of philanthropy and support to Hindu Religious Institutions.".

4. After section 162 of the Principal Act, the following new section shall be added, namely:- Addition of new section.

**"the existing Chairpersons/ members of Trust Boards of the Institutions including TTDs shall cease to hold office.**

163. Notwithstanding anything contained in the Principal Act, all the Chairpersons and Members of the Trust Boards of all Institutions including TTDs holding office at the commencement of the Andhra Pradesh Charitable and Hindu Religious Institutions and Endowments (Amendment) Act, 2014 shall cease to hold office forthwith and thereupon it shall be competent for the Government to appoint a person or persons to exercise the powers and perform the functions of the Boards of Institutions including TTDs till new Trust Boards are reconstituted and Chairman/ Members are appointed in accordance with the provisions of sections 15 and 96 of the Principal Act as amended by this Act.".

5. The Andhra Pradesh Charitable and Hindu Religious Institutions and Endowments (Amendment) Ordinance, 2014 is hereby repealed. Repeal of Ordinance No. 3 of 2014.

## STATEMENT OF OBJECTS AND REASONS

According to sections 15 (1) and (2) and 96 of the Andhra Pradesh Charitable and Hindu Religious Institutions and Endowments Act, 1987, the following number of trustees are appointed by the Government, Dharmika Parishad, Commissioner and Dy. Commissioner of the Department in respect of the institutions under their authority.

| Sl. No. | Section | Income of the Institution (per annum) | Appointing Authority | Number of Trustees/Members |
|---|---|---|---|---|
| 1 | 15(1) | Rs. 1 Crore and above | Government | 9 (+1 Ex Officio) |
| 2 | 15(1) | Rs. 25 Lakhs to 1 Crore | Dharmik Parishad | 9 (+1 Ex Officio) |
| 3 | 15(2) | Rs. 2 Lakhs to 25 Lakhs | Commissioner | 5 (+ 1 Ex Officio) |
| 4 | 15(2) | Less than Rs. 2 Lakhs | Dy. Commissioner | 3 (+1Ex Officio) |
| 5 | 96 | TTD | Government | 11 (+4 Ex Officio) |

As per the provisions of sub-section (1) of section 15 of the Act, Government are empowered to appoint Trust Boards with such number of members to the Institutions included in clause(a) of section 6 of the Act and whose income exceeds rupees one crore. Now, it has been decided to empower the Government to classify the said institutions into three categories for the purpose of constituting Trust Boards with such number of members basing on the annual income of the said Institution viz:-

(1) For the institutions, whose income exceeding Rs.20.00 crores (Rupees Twenty Crores) shall constitute Trust Boards with 15 members;

(2) For the institution, whose income exceeds Rs.5.00 crores (Rupees Five Crores) but less than Rs.20.00 crores (Rupees Twenty Crores) shall constitute Trust Boards with 9 members;

(3) For the institution, whose income exceeds Rs. 1.00 crore (Rupees One Crore) but below Rs.5.crores (Rupees Five Crores) shall constitute Trust Board with 9 members and to retain the powers of the Andhra Pradesh Dharmika Parishad without any change.

Accordingly, it has become necessary to amend the said provisions of section 15.

Government have examined the Constitution of Trust Boards of Institutions including the TTDs under the Andhra Pradesh Charitable and Hindu Religious Institutions and Endowments Act, 1987 and felt that there is a need to appoint appropriate number and type of trustees/members so that there is a proper representation of persons from different walks of life, who can contribute to more effective management of the affairs of the Institutions.

The following modifications are proposed in the constitution of Boards.

(i) The overall strength be increased by two more members in the Institutions covered under Section 15 (1) and (2) so that the additional members may represent from the category of prominent persons with a long track record of philanthropy and support to Hindu Religious Institutions.

(ii) The overall strength be increased by three more members in the Board of TTD under section 96 - one from the category of prominent person with a long track record of philanthropy and support to Hindu Religious Institutions.

It is also proposed that in order to facilitate constitution of Boards as per the revised composition, it has become necessary to

provide cessation of offices held by the existing chairpersons and members of institutions including TTDs. Therefore, it is proposed to add a new section 163 to the said Act to provide somewhat on the lines that "Notwithstanding anything contained in the Principal Act, all the Chairpersons and Members of the Trust Boards of all Institutions including TTDs holding office at the commencement of the Andhra Pradesh Charitable and Hindu Religious Institutions and Endowments (Amendment) Act, 2014 shall cease to hold office forthwith and thereupon it shall be competent for the Government to appoint a person or persons to exercise the powers and perform the functions of the Boards of Institutions including TTDs till new Boards are reconstituted and Chairman/Members are appointed in accordance with sections 15 and 96 of the Principal Act as amended by this Act".

Accordingly, Government have decided to amend the said provisions of the Act suitably. It has therefore become necessary to amend the said Act.

As the Legislature was not then in session, having been prorogued, and it has been decided to give effect to the above decision immediately, the Andhra Pradesh Charitable and Hindu Religious Institutions and Endowments (Amendment) Ordinance, 2014. (A.P. Ordinance 3 of 2014) was promulgated by the Governor on the 9th August, 2014.

This Bill seeks to replace the said Ordinance and to give effect to the decision of appointing Trust Boards with such number of Members taking into consideration of the annual income of such institutions under section 15 of the Act.

PYDIKONDALA MANIKYALA RAO
MINISTER FOR ENDOWMENTS

## MEMORANDUM REGARDING DELEGATED LEGISLATION

Clause 1(2)(i) of the Bill authorizes the Government to issue notification in respect of matters specified therein and generally to carry out the purposes of the Act.

As such the notification so issued, which is intended to cover matters mostly of procedural in nature is to be laid on the table of the both the Houses of the State Legislature and will be subject to any modification made by the Legislature.

The above provision of the bill regarding delegated legislation is thus of normal type and is mainly intended to cover matters of procedure.

PYDIKONDALA MANIKYALA RAO
MINISTER FOR ENDOWMENTS

## MEMORANDUM UNDER RULE 95 OF THE RULES OF PROCEDURE AND CONDUCT OF BUSINESS IN THE ANDHRA PRADESH LEGISLATIVE ASSEMBLY.

The Andhra Pradesh Charitable and Hindu Religious Institutions and Endowments (Amendment) Bill, 2014, after it is passed by the Legislature of the State may be submitted to the Governor for his assent under article 200 of the Constitution of India.

**PYDIKONDALA MANIKYALA RAO**
MINISTER FOR ENDOWMENTS

**K. SATYANARAYANA RAO,**
Secretary to State Legislature (I/c).

# ఆంధ్రప్రదేశ్ బిల్లులు

# ఆంధ్రప్రదేశ్ శాసనసభ

**ఈ క్రింది బిల్లు ఆంధ్రప్రదేశ్ శాసనసభలో 2014 సెప్టెంబర్ 5వ తేదీన ప్రవేశపెట్టబడినది.**

## 2014 లోని 6వ శాసనసభ బిల్లు

## ఆంధ్రప్రదేశ్ ధార్మిక మరియు హిందూమత సంస్థల మరియు ఎండోమెంట్ల చట్టము, 1987ను ఇంకనూ సవరించుటకైన బిల్లు

భారత ప్రజారాజ్యపు అరవై ఐదవ సంవత్సరములో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర శాసన మండలి ఈ క్రింది విధముగా శాసనము చేసినది:-

సంగ్రహనామము మరియు ప్రారంభము.

1. (1) ఈ చట్టమును ఆంధ్రప్రదేశ్ ధార్మిక మరియు హిందూమత సంస్థల మరియు ఎండోమెంట్ల (సవరణ) చట్టము, 2014 అని పేర్కొనవచ్చును.

(2)(ఎ) 2వ పరిచ్ఛేదపు ఖండము (i), రాష్ట్రప్రభుత్వము అధిసూచన ద్వారా నియతము చేసిన తేదీన అమలులోనికి వచ్చును;

(బి) చట్టపు మిగిలిన నిబంధనలు, 2014, ఆగస్టు 9వ తేదీన మరియు అప్పటి నుండి అమలులోనికి వచ్చినట్లు భావించవలెను.

15వ పరిచ్ఛేదము నకు సవరణ.

1987లోని 30వ చట్టము.

2. (ఇందు ఇటు పిమ్మట ప్రధాన చట్టమని పేర్కొనబడు) ఆంధ్రప్రదేశ్ ధార్మిక మరియు హిందూమత సంస్థల మరియు ఎండోమెంట్ల చట్టము, 1987లోని 15వ పరిచ్ఛేదములో, -

(i) ఉప-పరిచ్ఛేదము (1)కు బదులుగా ఈ క్రింది దానిని ఉంచవలెను, అదేదనగా,-

"(1) 6వ పరిచ్ఛేదపు ఖండము (ఎ) క్రింద ప్రచురించబడిన జాబితాలో చేర్చబడిన ఏదేని సంస్థ,-

(i) సంవత్సరానికి రూ. 20.00 కోట్లకు (ఇరవై కోట్ల రూపాయలు) మించి ఆదాయం వచ్చే సంస్థకు ప్రభుత్వము పదిహేను మంది (15) వ్యక్తులతో కూడిన ట్రస్టీల బోర్డును ఏర్పాటుచేయవలెను;

(ii) సంవత్సరానికి రూ. 5.00 కోట్ల (ఐదు కోట్ల రూపాయలు) నుండి రూ.20.00 కోట్లు (ఇరవై కోట్ల రూపాయలు) మధ్య ఆదాయం వచ్చే సంస్థకు, ప్రభుత్వం పదకొండు మంది (11) వ్యక్తులతో కూడిన ట్రస్టీల బోర్డును ఏర్పాటుచేయవలెను;

(iii) సంవత్సరానికి రూ. 1.00 కోటి (ఒక కోటి రూపాయలు) నుండి రూ.5.00 కోట్లు (ఐదు కోట్ల రూపాయలు) మధ్య ఆదాయం వచ్చే సంస్థకు, ప్రభుత్వం తొమ్మిదిమంది (9) వ్యక్తులతో కూడిన ట్రస్టీల బోర్డును ఏర్పాటుచేయవలెను;

(iv) సంవత్సరానికి రూ. 25.00 లక్షలు (ఇరవైఐదు లక్షల రూపాయలు) నుండి రూ 1.00 కోటి (ఒకకోటి రూపాయలు) మధ్య ఆదాయం వచ్చే సంస్థకు, ఆంధ్రప్రదేశ్ ధార్మిక పరిషత్తు తొమ్మిది మంది (9) వ్యక్తులతో కూడిన ట్రస్టీల బోర్డును ఏర్పాటుచేయవలెను;

(ii) ఉప-పరిచ్ఛేదము (2)లో,-

(ఎ) ప్రారంభ పేరాలో, "ఐదుగురు వ్యక్తులు" అను పదములకు బదులుగా "ఏడుగురు వ్యక్తులు" అను పదములను మరియు "ముగ్గురు వ్యక్తులు" అను పదములకు బదులుగా "ఐదుగురు వ్యక్తులు" అను పదములను వరుసగా ఉంచవలెను;

(బి) ఐదవ వినాయింపునకు బదులుగా, ఈ క్రింది దానిని ఉంచవలెను, అదేదనగా:-

"అంతేకాక, ట్రస్టీల బోర్డులోని ఇద్దరు సభ్యులు లోకోపకార సేవలో దీర్ఘకాలంగా అనుభవం కలిగివుండి మరియు హిందూ మత సంస్థలకు తోడ్పాటునందిస్తున్న ప్రముఖ వ్యక్తులై ఉండవలెను.".

96వ పరిచ్ఛేదము నకు సవరణ.

3. ప్రధాన చట్టపు 96వ పరిచ్ఛేదములోని, ఉప-పరిచ్ఛేదము (1)లో,-

(i) ప్రారంభ పేరాలో, "పదిహేను మంది సభ్యులు" అను పదములకు బదులుగా, "పందొమ్మిది మంది సభ్యులు" అను పదములను ఉంచవలెను;

(ii) అంశము (v) తరువాత, వినాయింపుకు ముందు, ఈ క్రింది దానిని చేర్చవలెను, అదేదనగా:-

"(vi) ఒకరు లోకోపకార సేవలో దీర్ఘకాలంగా అనుభవం కలిగి యుండి మరియు హిందూ మత సంస్థలకు తోడ్పాటునందిస్తున్న ప్రముఖ వ్యక్తి అయి ఉండవలెను.".

4. ప్రధాన చట్టపు 162వ పరిచ్ఛేదము తరువాత, ఈ క్రింది కొత్త పరిచ్ఛేదమును చేర్చవలెను, అదేదనగా,- కొత్త పరిచ్ఛేదమును చేర్చుట.

"తిరుమల తిరుపతి దేవస్థానము లతోసహా ప్రస్తుతమున్న ట్రస్టు బోర్డు ఛైర్-పర్సన్లు/సభ్యులు తమ పదవులను కోల్పోవుట.

163. ప్రధాన చట్టములో ఏమున్నప్పటికినీ, ఆంధ్రప్రదేశ్ ధార్మిక మరియు హిందూమత సంస్థల మరియు ఎండోమెంట్ల (సవరణ) చట్టము, 2014 ప్రారంభమైన నాటికి పదవులను కలిగియున్న తిరుమల తిరుపతి దేవస్థానములతో సహా అన్ని సంస్థల ట్రస్టు బోర్డుల ఛైర్-పర్సన్లు మరియు సభ్యులు అందరూ వెంటనే తమ పదవులను కోల్పోవుదురు మరియు అటుమీదట, ఈ చట్టము ద్వారా సవరించబడినట్లుండు ప్రధాన చట్టపు 15వ మరియు 96వ పరిచ్ఛేదముల యొక్క నిబంధనలననుసరించి కొత్త ట్రస్టు బోర్డులు తిరిగిఏర్పాటుచేయబడునంత వరకు మరియు ఛైర్మను/సభ్యులు నియామకము చేయబడునంత వరకు తిరుమల తిరుపతి దేవస్థానములతో సహా సంస్థల బోర్డుల యొక్క అధికారాలను వినియోగించుటకు మరియు కృత్యములను నిర్వర్తించుటకు ఒక వ్యక్తిని లేదా వ్యక్తులను నియమించుటకు ప్రభుత్వము సమర్థత కలిగివుండును.".

5. ఆంధ్రప్రదేశ్ ధార్మిక మరియు హిందూమత సంస్థల మరియు ఎండోమెంట్ల (సవరణ) అధ్యాదేశము, 2014 ఇందుమూలముగా రద్దు చేయడమైనది. 2014లోని 3వ అధ్యాదేశము రద్దు.

పైడికొండల మాణిక్యాలరావు
దేవాదాయ శాఖమంత్రి

## ఉద్దేశాలు కారణాలు

ఆంధ్రప్రదేశ్ ధార్మిక మరియు హిందూమత సంస్థల మరియు ఎండోమెంట్ల చట్టము, 1987 యొక్క 15(1), 15(2) మరియు 96వ పరిచ్ఛేదములను అనుసరించి, ప్రభుత్వము, ధార్మిక పరిషత్తు, ఎండోమెంట్ల శాఖ కమీషనరు మరియు డిప్యూటీ కమీషనరుచే వారి యొక్క ప్రాధికారం క్రింద గల సంస్థలకు సంబంధించి ఈ క్రింది ట్రస్టీలు నియమించబడ్డాయి:-

| వరుస సంఖ్య | పరిచ్ఛేదము | సంస్థ ఆదాయము (సంవత్సరానికి) | నియామక ప్రాధికారి | ట్రస్టీలు/సభ్యుల సంఖ్య. |
|---|---|---|---|---|
| 1. | 15(1) | ఒక కోటి రూపాయలు మరియు అంతకు పైబడి | ప్రభుత్వము | తొమ్మిది మంది (+1 పదవిరీత్యా) |
| 2. | 15(1) | రూ.25 లక్షల నుండి ఒక కోటి రూపాయల వరకు | ధార్మిక పరిషత్తు | తొమ్మిది మంది (+1 పదవిరీత్యా) |
| 3. | 15(2) | రూ. 2 లక్షల నుండి రూ.25 లక్షల వరకు | కమీషనరు | ఐదుగురు (+1 పదవిరీత్యా) |
| 4. | 15(2) | రూ. 2 లక్షల లోపల | డిప్యూటీ కమీషనరు | ముగ్గురు (+1 పదవిరీత్యా) |
| 5. | 96 | తిరుమల తిరుపతి దేవస్థానములు. | ప్రభుత్వము | పదకొండు మంది (+4 పదవిరీత్యా) |

చట్టపు 15వ పరిచ్ఛేదపు ఉప-పరిచ్ఛేదము (1) యొక్క నిబంధనలననుసరించి చట్టము యొక్క 6వ పరిచ్ఛేదపు ఖండము (ఎ)లో చేర్చబడి మరియు వాటి ఆదాయం ఒక కోటి రూపాయలు మించిన సంస్థల యొక్క అట్టి సభ్యుల సంఖ్యతోపాటు ట్రస్టు బోర్డులను నియమించుటకు ప్రభుత్వమునకు అధికారం లభిస్తున్నది. సదరు సంస్థ యొక్క వార్షిక ఆదాయం ఆధారంగా అట్టి సభ్యుల సంఖ్యతోపాటు ట్రస్టు బోర్డులను ఏర్పాటుచేయు నిమిత్తం సదరు సంస్థలను మూడు వర్గాలుగా వర్గీకరించడానికి ప్రభుత్వానికి అధికారం కల్పించాలని ఇపుడు నిర్ణయించబడింది, అవేవనగా:-

(1) రూ. 20.00 కోట్లకు (ఇరవై కోట్ల రూపాయలు) మించిన ఆదాయం కలిగిన సంస్థలకు 15 మంది సభ్యులతో ట్రస్టీల బోర్డును ఏర్పాటుచేయవలెను;

(2) రూ. 5.00 కోట్లు (ఐదుకోట్ల రూపాయలకు) మించి, అయితే రూ.20.00 కోట్లు (ఇరవై కోట్ల రూపాయలు) తక్కువ ఆదాయం కలిగిన సంస్థలకు 9 మంది సభ్యులతో ట్రస్టీల బోర్డును ఏర్పాటుచేయవలెను;

(3) రూ. 1.00 కోటి (ఒక కోటి రూపాయలకు) మించి, అయితే రూ 5.00 కోట్లకు (ఐదు కోట్ల రూపాయలకు) తక్కువ ఆదాయం కలిగిన సంస్థలకు 9 మంది సభ్యులతో ట్రస్టు బోర్డును ఏర్పాటుచేయవలెను మరియు ఆంధ్రప్రదేశ్ ధార్మిక పరిషత్తు అధికారములను ఎటువంటి మార్పులేకుండా ఉంచవలెను.

తదనుసారంగా 15వ పరిచ్ఛేదపు నిబంధనలను సవరించవలసిన అవసరం ఏర్పడింది.

ఆంధ్రప్రదేశ్ ధార్మిక మరియు హిందూమత సంస్థల మరియు ఎండోమెంట్ల చట్టము, 1987 క్రింద తిరుమల తిరుపతి దేవస్థానములతోసహా సంస్థల బోర్డుల ఏర్పాటును ప్రభుత్వము పరిశీలించి సముచితమైన సంఖ్యలో మరియు వివిధ రకముల ట్రస్టీలు/సభ్యులను నియమించవలసిన అవసరం ఉందని భావించింది. తద్వారా, సంస్థల వ్యవహారములను మరింత సమర్థవంతంగా నిర్వహించగలిగిన వివిధ జీవన రంగాల్లోని వ్యక్తులకు తగిన ప్రాధాన్యం ఉంటుంది.

బోర్డుల ఏర్పాటులో ఈక్రింది మార్పులు, చేయడానికి ప్రతిపాదించబడింది:-

(i) 15(1) మరియు 15(2) పరిచ్ఛేదము క్రిందకు వచ్చు సంస్థలలో మరో ఇద్దరు సభ్యులను పెంచడం ద్వారా వారి మొత్తము సంఖ్యను పెంచడం అందువలన, లోకోపకార సేవలో దీర్ఘకాలంగా అనుభవం కలిగి ఉండి మరియు హిందూమత సంస్థలకు తోడ్పాటు అందిస్తున్న ప్రముఖ వ్యక్తుల వర్గము నుండి అదనపు సభ్యులు ప్రాతినిధ్యము వహించవచ్చును.

(ii) 96వ పరిచ్ఛేదము క్రింద తిరుమల తిరుపతి దేవస్థానముల బోర్డులో మరో ముగ్గురు సభ్యులను పెంచడం ద్వారా వారి మొత్తము సంఖ్యను పెంచడం- ఒకరు లోకోపకార సేవలో దీర్ఘకాలంగా అనుభవం కలిగిఉండి మరియు హిందూమత సంస్థలకు తోడ్పాటునందిస్తున్న ప్రముఖ వ్యక్తుల వర్గము నుండి ఉంటారు.

సవరించబడిన కూర్పు ప్రకారం బోర్డులను ఏర్పాటు చేయుటకు వీలుగా, తిరుమల తిరుపతి దేవస్థానములతోసహా ప్రస్తుతమున్న సంస్థల ఛైర్-పర్సన్లు మరియు సభ్యులు నిర్వహించుచున్న తమ పదవులను విరమించవలసిన అవసరము ఏర్పడిందని ప్రతిపాదించడ మైనది. అందుచేత, "ప్రధాన చట్టములో ఏమి ఉన్నప్పటికిని, ఆంధ్రప్రదేశ్ ధార్మిక మరియు హిందూమత సంస్థల మరియు ఎండోమెంట్ల (సవరణ) చట్టము, 2014 ప్రారంభమైన నాటికి పదవులను కలిగి ఉన్న తిరుమల తిరుపతి దేవస్థానములతోసహా అన్ని సంస్థల ట్రస్టు బోర్డుల ఛైర్-పర్సన్లు మరియు సభ్యులు అందరూ వెంటనే తమ పదవులను కోల్పోవుదురు. మరియు

అటుమీదట ఈ చట్టము ద్వారా సవరించబడిన ప్రధాన చట్టపు 15వ మరియు 96వ పరిచ్ఛేదముల యొక్క నిబంధనల ననుసరించి కొత్త బోర్డులు తిరిగి ఏర్పాటు చేయబడునంత వరకు మరియు ఛైర్మను/సభ్యులు నియామకము చేయబడునంత వరకు తిరుమల తిరుపతి దేవస్థానములతో సహా సంస్థల బోర్డుల యొక్క అధికారములను వినియోగించుటకు మరియు కృత్యములను నిర్వర్తించుటకు ఒక వ్యక్తిని లేదా వ్యక్తులను నియమించుటకు ప్రభుత్వము సమర్థత కలిగి ఉండును" అను భావము వచ్చేలాగున సదరు చట్టమునకు కొత్తగా 163వ పరిచ్ఛేదమును చేర్చుటకు ప్రతిపాదించబడింది.

తదనుసారంగా, చట్టపు సదరు నిబంధనలను తగువిధంగా సవరించాలని ప్రభుత్వము నిర్ణయించింది. అందుచేత, సదరు చట్టాన్ని సవరించవలసిన అవసరం ఏర్పడింది.

రాష్ట్ర శాసనమండలి అధివేశనావసానమై అప్పట్లో సమావేశములో లేనందుననూ, పై నిర్ణయమును వెంటనే అమలుపరచాలని నిర్ణయించినందుననూ, గవర్నరు, 2014, ఆగస్టు 9వ తేదీన ఆంధ్రప్రదేశ్ ధార్మిక మరియు హిందూమత సంస్థల మరియు ఎండోమెంట్ల (సవరణ) అధ్యాదేశము, 2014 (2014లోని 3వ ఆంధ్రప్రదేశ్ అధ్యాదేశము)ను జారీచేశారు.

ఈ బిల్లు, సదరు అధ్యాదేశము స్థానే ప్రవేశపెట్టుటకు మరియు చట్టము యొక్క 15వ పరిచ్ఛేదము క్రింద అట్టి సంస్థల వార్షిక ఆదాయాన్ని పరిశీలనలోనికి తీసుకుంటూ, అట్టి సభ్యుల సంఖ్యతో ట్రస్టు బోర్డులను నియమించాలనే నిర్ణయాన్ని అమలుచేయుటకు ఉద్దేశించబడింది.

పైడికొండల మాణిక్యాలరావు
దేవాదాయ శాఖమంత్రి

## ప్రదత్త శాసన నిర్మాణమును గురించిన వివరణ

బిల్లులోని ఖండము 1(2)(i), దానిలో నిర్దిష్టపరచిన విషయములకు సంబంధించి అధిసూచనను జారీచేయుటకు మరియు సాధారణముగా ఈ చట్టపు ప్రయోజనములను నెరవేర్చడానికి ప్రభుత్వమునకు ప్రాధికారమిచ్చుచున్నది.

ఆ విధముగా జారీచేయబడిన అధిసూచన చాలావరకు ప్రక్రియాపరమైన స్వభావము గల విషయాలకై ఉద్దేశించినదే. దానిని రాష్ట్ర శాసనమండలి యొక్క ఉభయసదనముల సమక్షమున ఉంచవలెను. మరియు అది శాసనమండలి చేయు ఏవేని మార్పులకు లోనై ఉండును.

కనుక, ప్రదత్త శాసన నిర్మాణానికి సంబంధించిన బిల్లులోని పై నిబంధన సాధారణ మైనది మరియు ప్రధానంగా ప్రక్రియాపరమైన విషయముల కొరకు ఉద్దేశింపబడినది.

పైడికొండల మాణిక్యాలరావు
దేవాదాయ శాఖమంత్రి

# ఆంధ్రప్రదేశ్ శాసనసభ కార్యకలాప ప్రక్రియ మరియు నిర్వహణ నియమావళిలోని 95వ నియమము క్రింద వివరణ

ఆంధ్రప్రదేశ్ ధార్మిక మరియు హిందూమత సంస్థల మరియు ఎండోమెంట్ల (సవరణ) బిల్లు, 2014ను రాష్ట్ర శాసన మండలి ఆమోదించిన పిమ్మట, భారత సంవిధానములోని 200వ అనుచ్ఛేదము క్రింద అనుమతి నిమిత్తము గవర్నరుకు సమర్పించవలెను.

పైడికొండల మాణిక్యాలరావు
దేవాదాయ శాఖమంత్రి

కె.సత్యనారాయణ రావు
రాష్ట్ర శాసనమండలి కార్యదర్శి (ఇన్‌చార్జ్)

PRINTED AND PUBLISHED BY THE COMMISSIONER OF PRINTING, GOVERNMENT OF ANDHRA PRADESH, HYDERABAD.